


KERALA SOAP INSTITUTE, CALICUT

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్

కాలికట్


## ★ పఠాభి పంచాంగం ★

ఏప్రిల్ 21—

భావకవిని కాను:
అహంభావ కవిని నేను.

ఏప్రిల్ 22—

ఉద్యోగం పురుషలక్షణం :
నిరుద్యోగం మహాపురుషలక్షణం.

ఏప్రిల్ 23—

గాంధీ ఉపదేశ ద్వయంబు-
1. రాటముమీద పడకుచుండుట:
2. పోరాటములోన పడక కుండుట.

ఏప్రిల్ 24—

ఈ నాడు వ్యాకరణం లోనేగాక అంతర్జాతీయ వ్యవహారాల్లోకూడా సంధులు పాటింపబడటం లేదు.

ఏప్రిల్ 25—

ప్రజానీకములో మానాలుపోయి సమానాలు రావాలంటాడు కమ్యూనిష్టు సోదరుడు.

ఏప్రిల్ 26—

తీసినా వేసినా బాధకల్పించునవి పన్నులు.

ఏప్రిల్ 27—

పంట పండించటంలో పూజ్యమయినా కోతలు కోయటంలో మొనగాడు.

●

## • తీతూవు త్రయాంగం •

★ ఈ వారపు రాజకీయ త్రయాలు

అగ్రరాజ్యత్రయం, ఆంగ్ల ఆమాత్యత్రయం, పట్టాభి రాజాజీ ప్రకాశత్రయం ఈ వారపురాజకీయాల్లోని మూడు ముఖ్య త్రయాలు.

★ నిజం, నిజం

నిజంగా, కలిలో ఆకలే కమ్యూనిజానికి కారణం.

★ పరమసత్యాలు

స్వార్థంలో పరమార్థాన్ని, అణువులో పరమాణువునీ చూడగల్గే వాడికే నేటిసత్యాలలోని పరమసత్యం ప్రత్యక్షమవుతుంది.